నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | నవంబర్ 11, 2024 | www.navatelangana.com

సమస్యలను శాశ్వతంగా పరిష్కారిస్తాం



నవతెలంగాణ-నిర్మల్

పట్టణంలోని సమస్యలను శాశ్వతంగా పరిష్కారిస్తామని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్డు సమస్యలను కాలనీవాసులకు అడిగితెలుసుకున్నారు. అనంతరం కాలనీలో కాలియ తిరుగు త్వరలోనే సమస్యలను శాశ్వతంగా పరిష్కారిస్తామన్నారు. ఆయన వెంట కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటు సెక్టార్‌లో జాబ్ మేళా

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మంగళవారం ప్రయివేట్ సెక్టార్‌లోని కెఎల్ గ్రూప్ హైదరాబాద్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్ ఖాళీలు ఉన్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తి గల నిర్మల్ జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ, విద్యా అర్హత సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో ఈనెల12న ఉదయం 11 గంటలకు నిర్మల్ జిల్లాలో ఎన్టీఆర్ గ్రౌండ్ మీని స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తగల నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు కావాల్సిందిగా తెలిపారు. పూర్తి వివరాలకు 7730820444, 9441535253 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రథమ స్థానంలో నిలిచిన ఆదిలాబాద్ జట్టు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరుగుతున్న అండర్ 14 బాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా బాలికల జట్టు కోచ్ అరవింద్, మేనేజర్ స్ఫూర్తి, వివేకులు తెలిపారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో అదిలాబాద్ జిల్లా జట్టు వరంగల్‌పై 8-2 తేడాతో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావ్, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, డీవైస్ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పార్థసారథి, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం నిర్వాహకులు సాయి రవికుమార్, హరిచరణ్ క్రీడాకారులను అభినందించారు.

నిరుపేదల పక్షాన ఉద్యమం

నవతెలంగాణ-తాంసి

నిరుపేదల పక్షాన సీపీఐ పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం దాది శంకర్ వర్ధంతి సందర్భంగా ఈదుల్లా సవర్గామ గ్రామంలో ఆయన స్తూపం వద్ద నాయకులు నివాళులర్పించి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాది శంకర్ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాల కోసం అంకితం చేశారన్నారు. వారిని ఆదుకొని వారి కోసమే తపిస్తూ తమ ఆస్తులు సైతం నిరుపేద కుటుంబాలకు పంచిన వ్యక్తి అని కొనియాడారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవితాన్ని సైతం గడిపారని తెలిపారు. తాంసి, భీంపూర్ మండలాల్లోని భూస్వామి పెత్తందార్ల వ్యతిరేకంగా పోరాటాలు చేసి వారి ఆస్తులను సైతం భూమిలేని నిరుపేదలకు పంచారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ జెండాను చేత పట్టుకొని నిరుపేద ప్రజల పక్షాన నిలబడి ఇప్పటివరకు పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విలాస్, సత్యాజీ, దేవిదాస్, రమేష్, నాయకులు కార్యకర్తలున్నారు.

సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

- సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ రాజ్ మార్మాట్ అన్నారు. ఆదివారం మండలంలోని భీంనగర్ ప్రధాన్ గూడ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి తప్పులు లేకుండా సర్వేను నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఈఓ సంజీవ్, సిబ్బంది ఇద్రిస్ ఉన్నారు.

తాంసి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సమగ్ర సర్వే తాంసి భీంపూర్ మండలల్లోని ఆయా గ్రామాలలో ఆదివారం ముమ్మరంగా కొనసాగుతుంది. గ్రామాలకు కేటాయించిన ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరణతో పాటు అందులో పొందపరచిన అన్ని వివరాలను సేకరిస్తున్నారు. మండలాలకు కొనసాగుతున్న సమగ్ర సర్వేలను ఎంపీడీఓలు మోహన్ రెడ్డి, గోపాలకృష్ణారెడ్డి సర్వేలను పరిశీలించారు. సర్వేలో ఎటువంటి తప్పులు దొర్ల కుండా కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలను మాత్రమే నమోదు చేయాలన్నారు.

ఆదివాసీ గ్రామాల్లో విద్యపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీ రాయి సెంటర్, తుడుం దెబ్బ నాయకులు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా సార్మేడి దుర్గు పటేల్, తుడుం దెబ్బ నాయకులు పుర్కా బాపురావ్, కనక ప్రభాకర్ ఆయా గ్రామాల్లో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని పునాగూడ, రూపాపూర్, శివనారా, అల్లిగూడ, సేద్వాయి, మారేగావ్, హీరాపూర్, వర్కువాహి, చిన్నకుండీ, కొత్తపల్లి-జి గ్రామాల్లోని గిరిజన పాఠశాలలో ఇప్పటి వరకు ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆదివాసీ గిరిజన విద్యార్థులు చదువుకు దూరంలో ఉండి బయట తిరుగుతున్నారని వాపోయారు. పాఠశాల భవనాలున్న చోట ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయులు ఉన్నచోట పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు లేవన్నారు. స్వాతంత్ర వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ఆదివాసీ విద్యార్థులు బాహ్య ప్రపంచంతో పోటీపడలేక పోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం విడి గిరిజన ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. వారి వెంట ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పెందోర్ సంతోష్, గ్రామస్తులున్నారు.

తుకుడోజి మహారాజ్ పుణ్యతిథి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని రాంనగర్ కాలనీలో తుకుడోజి మహారాజ్ పుణ్యతిథి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళ తుకుడోజి భక్తులు భజన కీర్తనల నడుమ పల్లకి సేవ చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించగా ఆయన అన్నదాన కార్యక్రమానికి తనవంతు సహకారం అందించారు. సాయంత్రం సమయంలో రాంనగర్ కాలనీ రామాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సత్కరించారు. అక్కడి స్థానికులను, యువకులను ఆయన ఆప్యాయంగా పలకరించి ముందుకుసాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ, రామారావు, తుకారాం, నారాయణ, నవీన్, శంకర్, అభిలాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు భరోసా ఏదీ..?

- రబీ సీజన్ వచ్చినా దరిచేరని వైనం
- విధి విధానాల ఖరారులో తీవ్ర జాప్యం
- ఆర్థిక అండ లభించక అన్నదాతల అవస్థలు
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఆతృతగా ఎదురుచూపు
- నేడు అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసాపై స్పష్టత కరువైంది. రాష్ట్ర సర్కారు కొలువు దీరి దాదాపు ఏడాది సమయం కావస్తున్నా.. ఇప్పటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయడం లేదు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ముగిసిపోగా.. తాజాగా రబీ సీజన్ ప్రారంభమైంది. కానీ ఇప్పటికీ రైతు భరోసా నిధులు ఎప్పటి వరకు వస్తాయో స్పష్టత లేని పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా ఆర్థిక అండ లభించక అన్నదాతలు అవస్థలకు గురవుతున్నారు. రైతు భరోసాకు సంబంధించిన విధి విధానాలు రూపొందిస్తున్నామని.. త్వరలోనే విడుదల చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఎప్పటిలోగా వస్తాయో స్పష్టత లేకుండా పోయింది. ఇప్పటికే రుణమాఫీ ప్రక్రియ పూర్తయినా.. ఇంకా వివిధ కారణాలతో మిగిలిపోయిన వారితో పాటు రూ.2లక్షల వరకు రుణం కలిగిన వారికి మాఫీ జరగకపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుభరోసా నిధులు విడుదల చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందిస్తూ వారికి ఆర్థిక అండదండలుగా ఉండేందుకు గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. రైతుల జీవన స్థితిలో మార్పులు రావాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ పథకం అన్నదాతలకు ప్రయోజనకరంగా మారింది. గత ప్రభుత్వం ఎకరానికి రూ.5వేల చొప్పున ఖరీఫ్, రబీ సీజన్‌కు రెండు విడతల్లో రూ.10వేల సాయం అందించేంది. గత ప్రభుత్వ హయాంలో కొంత ఆలస్యమైనా రైతుల ఖాతాల్లో జమ అయ్యేవి. ఇక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుబంధు సాయాన్ని రూ.7500చొప్పున రెండు విడతల్లో రూ.15వేలు అందిస్తామని హామీనిచ్చింది. ఈ పథకం పేరులో మార్పులు చేసి రైతుభరోసాగా నామకరణం చేసింది. కానీ అధికారంలోకి వచ్చి దాదాపు 11నెలలు కావస్తున్నా ఇప్పటికీ రైతుల ఖాతాల్లో ఆ నిధులు జమ కావడం లేదు. దీంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా సక్రమంగా వచ్చే డబ్బులు రాకపోయే సరికి నిరాశకు గురవుతున్నారు. పెట్టుబడి కోసం అప్పులు తీసుకొచ్చిన రైతులు వాటిని తీర్చేందుకు రైతుభరోసా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇది వరకే ఖరీఫ్ ముగిసిపోగా.. రబీ సీజన్ కూడా ప్రారంభమైంది. కానీ ప్రభుత్వం మాత్రం రైతుభరోసా పథకంపై ఇంకా క్లారిటీ ఇవ్వడం లేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విధి విధానాల ఖరారులో జాప్యం..!

ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది 1.64లక్షల మంది రైతులు రైతుబంధు సాయం పొందగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1.31లక్షలు, మంచిర్యాలలో 1.52లక్షలు, నిర్మల్ జిల్లాలో 1.33లక్షల మంది రైతులు రైతుబంధు సాయం అందుకున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా ప్రభుత్వ నిధులను దుబారా చేసిందని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. మరోపక్క సాగులో లేని భూములతో పాటు వందల ఎకరాలు కలిగిన భూస్వాములకు కూడా రైతుబంధు నిధులు అందజేయడం ద్వారా ప్రభుత్వ ఖజనాకు నష్టం వాటిల్లుతోందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో మార్పులు చేర్పులు చేపట్టాలని భావించింది. ఇందుకు మంత్రివర్గ ఉప సంఘం నియమించగా.. ఉమ్మడి జిల్లాల వారీగా రైతుల నుంచి అభిప్రాయం సేకరించింది. ఈ పథకాన్ని పంటలు సాగు చేస్తున్న రైతులకే అందించాలని.. కొన్ని పరిమితులు విధించాలని డిమాండ్లు వినిపించాయి. వీటి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం ఈ పథకాన్ని ఓ కొలిక్కి తీసుకొచ్చి అమలు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. విధి విధానాలు ఖరారు చేసే పనిలో నిమగ్నమైనట్టు తెలిసింది. కానీ ఈ ప్రక్రియలో ఆలస్యం జరగడంతో రైతులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ప్రభుత్వ ఆలస్య వైఖరిని నిరసిస్తూ సోమవారం అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో నిరసన చేపట్టేందుకు రైతులు సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పెట్టుబడి సాయం త్వరగా అందించాలి

బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు.



ప్రభుత్వం రైతుభరోసాను విడుదల చేయకపోవడం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారంలోకి రాగానే రూ.15వేల చొప్పున అందిస్తామని చెప్పింది. కానీ రబీ సీజన్ వచ్చినా ఇంకా ఖాతాల్లో జమ చేయడం లేదు. ప్రభుత్వం త్వరగా విధివిధానాలు పూర్తిచేసి రైతులకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టత లేదు

శ్రీధర్‌స్వామి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, ఆదిలాబాద్

రైతుభరోసాకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా తమకు ఇలాంటి ఆదేశాలు రాలేదు. నూతన విధివిధానాలు రూపొందిస్తున్నట్లు తెలిసింది. కానీ ఈ పథకానికి సంబంధించి తమకు ఎలాంటి సమాచారం లేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

సుప్రీం తీర్పు అమలులో నిర్లక్ష్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. మండలంలోని పొచ్చర గ్రామంలో ఆదివారం కడదారపు గంగన్న మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప కులాలు ఏకతాటిపై తీసుకొచ్చి ఎస్సీ వర్గీకరణను అమలయ్యేంతవరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. గ్రామ అధ్యక్షులుగా కడదారపు భూమన్న మాదిగ, ప్రధాన కార్యదర్శి అలల్ శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు ముక్కుల నగేష్ మాదిగ, కార్యదర్శులు అగ్గిమల్ల రాకేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి కడదారపు అశోక్ మాదిగ, కమిటీ సభ్యులు పెద్దింటి శ్రీనివాస్, అలల్ అశోక్, పెంటపర్తి అశోక్, ప్రవీణ్, వసంత్, జస్వంత్, సలహాదారులుగా కడదారపు గంగన్న, అల్లకొండ గంగాధర్, కే చిన్న గంగన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ మాదిగ, అడ్వకేట్ గుర్రాల ఆశన్న మాదిగ, ఆరెపల్లి గణేష్ మాదిగ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సేవ

- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్




నవతెలంగాణ-భైంసా

రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గానికి చెందిన 215 మంది లబ్ధిదారులకు రూ.55లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తన నివాసంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి సిబ్బంది నియమించడం జరిగిందన్నారు. ఏ సాయం కావాలన్న, సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలన్న వ్యక్తిగత సహాయకులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. తనకు నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులని వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా పాటుపడతానన్నారు. 11 నెలల కాలంలో 800 వరకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెండు మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు సుమన్, ఎనపోతుల మల్లేష్, తాలోడ్ శ్రీనివాస్, చిన్నారెడ్డి, గోప సాయినాథ్, దేవోజీ భూమేష్, వెంగల్ రావ్, రాకేష్, సిరం సుష్మారెడ్డి, దడిగే భోజన్న, అశోక్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు ఉన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

- కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం న్యూ హౌసింగ్ బోర్డ్ వార్డ్ నెంబర్ 12లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మావల న్యూ హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు గ్రీన్ వ్యాలీలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో స్వయంగా ఇంటి యజమాని నుండి సమాచారాన్ని సేకరించి ఫారంలో నమోదు చేయించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమటర్స్ ప్రభుత్వం సూచించిన నమూన ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండ ఫారంలో ఉన్న అంశాలను ఒకటికి రెండు సార్లు చదువుకొని తప్పులు దొర్లకుండా సర్వే నమోదు చేయాలనీ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ అధికారులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

బోథ్ : సమగ్ర కుటుంబ సర్వేలో అన్ని అంశాలు పొందుపరచాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు కౌటా-బి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో భాగంగా ప్రతి అక్షరాన్ని క్షుణంగా పరిశీలించి పొందుపరచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీఓ రమేష్, మండల ప్రత్యేక అధికారి వాజిద్ అలీ, ఎంపీఓ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



టీయూటీఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

- గౌరవాధ్యక్షులుగా ఎ.మురళీమోహన్‌రెడ్డి
- అధ్యక్షులుగా తుమ్మల లచ్చిరాం





నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చారిత్రక అవసరంగా ఏర్పడిన టీయూటీఎఫ్ నేడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో వెనుకడుగు వేయకుండా ప్రభుత్వాలు ఏవైనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో ముందు ఉంటుందని టీయూటీఎఫ్ నూతన అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో రాష్ట్ర విద్యా మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభలో 33 జిల్లాల నుంచి ఉపాధ్యాయులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, పలు తీర్మానాలను చేశారు. ఉపాధ్యాయ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకున్నారు. మహాసభల అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన రాష్ట్ర కార్యవర్గం..

టీయూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా ఎ.మురళీమోహన్‌రెడ్డి, అధ్యక్షులుగా తుమ్మల లచ్చిరాం, కార్యనిర్వాహక అధ్యక్షులుగా దామెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పి.రఘునందన్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గోపాల్ ఎన్నికయ్యారు. వీరికి ఉపాధ్యాయులందరూ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ మహాసభలో ప్రవేశ పెట్టిన 12 ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.



ఉద్యోగోన్నతి పొందిన గంగన్నకు సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

అదనపు డీఆర్‌డీఏగా ఉద్యోగోన్నతి పొందిన బిట్ల పెద్ద గంగన్నకు ఆదివారం మండలంలోని రుయ్యాడి గ్రామస్తులు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గ్రామపంచాయతీ భవనంలో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోక సంజీవ్ రెడ్డి, గోక ప్రకాష్ రెడ్డి, గాజుల సాంబశివ్, గోనెల గంగన్న, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

చెకుముకి పరీక్షలు విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అంకం గంగాధర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించి, విజయవంతం చేసినందుకు ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, ఎస్‌ఓలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 21న జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్షలు ఆయా మండలాల్లో నిర్వహించబడునని తెలిపారు. ఇదే స్ఫూర్తితో 8, 9, 10 తరగతుల ఒక్కొక్కరిని ముగ్గురు విద్యార్థులను పాఠశాలల నుంచి పంపాలని తెలియజేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, ఉపాధ్యక్షుడు రావుల గంగన్న, విద్యా కమిటీ కన్వీనర్ గజపల్లి నర్సయ్య, షేక్ నబీ పాల్గొన్నారు.



కత్రి సమాజ్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ కత్రి సమాజ్ ఆధ్వర్యంలో మావలలో నిర్మించిన నూతన భవనాన్ని ఆదివారం ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఖత్రి సమాజ్ కృషి పట్టుదలతో ముందుకు సాగి, లక్ష్యాన్ని చేరుకుంటారని కొనియాడారు. జనాభాలో అల్పసంఖ్యాకులైన అందరూ ఒకే బాటలో నడుస్తూ, మిగతా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్రి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమాజంలో ఉన్నత స్థానం ఉపాధ్యాయులకే

- విజయవంతమైన టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు
- పాల్గొన్న 33 జిల్లాల ఉపాధ్యాయులు
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గత బీఆర్ఎస్ హయంలో విద్యారంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాను కొనసాగిస్తుందని ఎంపీ గోడం నగేష్ ఆరోపించారు. విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నేటి సమాజంలో ఉన్నత స్థానం ఉపాధ్యాయులకే ఉంటుందని, విద్యార్థి భవిష్యత్తు, జాతి నిర్మాణం వీరి చేతుల్లో ఉందని అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన టీయూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యామహాసభలు విజయవంతంగా ముగిశాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మహాసభలకు ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే డీఈఓ ప్రణీత, కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముందుగా అమరవీరులకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కార్యక్రమ ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ గడిచిన 11 ఏండ్ల కాలంలో ఎన్నడు కూడా విద్య కమిషన్‌పై సమీక్ష జరగలేదన్నారు. పదేండ్ల పాటు ఎన్నడూ కూడా విద్య గురించి ఆలోచించలేదని, ఉపాధ్యాయుల గురించి పట్టించుకోలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ సమాజానికి మూలస్తంభం విద్యా వ్యవస్థ అని దాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ విద్య వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

12 ప్రధాన సమస్యల పరిష్కారమే ధ్యేయం...

ఈ మహాసభలో 12 ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా తీర్మణాలు చేశారు. లోపభూయిష్టమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. బకాయిలు ఉన్న 5 డీఏలకు గాను 1 డీఏ మాత్రమే ప్రకటించడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం మిగతా డీఏలు వెంటనే ప్రకటించాలని తీర్మానం చేశారు. పీఆర్సీ రిపోర్టును కమిటి నుంచి ప్రభుత్వం వెంటనే తెప్పించుకొని అమలుచేయాలన్నారు. 317 జీఓ అమలు వల్ల నష్టపోయిన భార్యా, భర్తలకు, వ్యాధిగ్రస్తులకు పరస్పర బదిలీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సాధ్యమైనంత తొందరగా సొంత జిల్లాలకు కేటాయించాలన్నారు. దీర్ఘకాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటన్నింటిని పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరాం, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి మనోహర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు బేర దేవన్న, ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మొగులయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, సుజాత, కైలాశం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, జలందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాజ్యాంగ ఫలాలను కాపాడుదాం



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

డా.బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను కాపాడుదామని మాల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గొల్లపేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువజన సంఘం, మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో గొల్లపేట్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, మాల సంక్షేమ సంఘం నాయకులు దేవి పరమేశ్వర్, నిమ్మల భూమన్న, చందా లింగన్న, సిద్ధ సాయన్న, మద్దెల రాజేందర్, దేవి రాజు కుమార్, సింగరి జగదీశ్వర్, సిద్ధ రాజేశ్వర్, సిద్ధ విజయ్, జాన రాజేశ్వర్, సిద్ధ లింగం, సిద్ధ లింగన్న, సిద్ధ పోశెట్టి పాల్గొన్నారు.

నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని 6వ వార్డు బర్కత్‌పుర కాలనీలో ఇనుప విద్యుత్ స్తంభం ప్రమాదంగా ఉండి పడిపోయే స్థితిలో ఉండటంతో ఆరో వార్డ్ కౌన్సిలర్ అఫ్రీన్ అమనుల్లాఖాన్ విషయాన్ని చైర్మెన్ రజురా సత్యం దృష్టికి తీసుకెళ్లడంతో ఆదివారం చెడిపోయిన ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్‌తో చేసినా నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. ప్రమాదం జరగకుండా సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులను బర్కత్‌పుర కాలనీవాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్, షబ్బీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ మనోహర్, జియా, గని, ముబిన్, రషీద్‌ఖాన్, జావిద్, హజర్, మజర్, శమీ, లతీఫ్, విద్యుత్‌శాఖ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే నెలలో హెల్త్ కార్డులు

- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే నెలలో హెల్త్ కార్డుల ద్వారా ప్రయోజనాలు చేకూరానున్నాయని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో జరిగిన ఎస్టీయూ జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న హెల్త్ కార్డుల ప్రయోజనాలు వచ్చే నెల నుంచి చేకూరానున్నాయని పేర్కొన్నారు. అలాగే జీఓ 317 ద్వారా స్పౌజ్ ఉపాధ్యాయులకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కానున్నాయని తెలియజేశారు. పెండింగ్ నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలనీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వార్డెన్ లను నియమించాలని అన్నారు. ఉన్నతీకరించబడిన ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కౌన్సిల్ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ కుమార్, బి.మనోహర్ ఆర్థిక కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టగా చప్పట్లతో ఆమోదించారు. అనంతరం ఇటీవల నూతనంగా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దిలేష్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శీతల్ చౌహాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుక విలాస్, ముకుందరావు, హెడ్ క్వార్టర్ సెక్రటరీ పోలీరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు జాదవ్ రవికుమార్ ఆత్మరామ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.మనోహర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన తూము శ్రీనివాస్‌కు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుంటే వారికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైనా రూ.60వేల చెక్కును, అదేవిధంగా దానగారి కొమురన్నకు రూ.22వేల 5వందల చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.మోహన్, మాజీ ఎంపీపీ బి.విఠల్ మాజీ ఎంపీటీసీ కానోబా శివలింగు ఉన్నారు

భీమ్‌రావుకు బంజారా హీరా పురస్కారం



నవతెలంగాణ-ఉట్నూర్

రాథోడ్ భీమ్‌రావు ఐటీడీఏ ఈఈగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా బంజారా రచయితల వేదిక ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు రాథోడ్ భీమ్‌రావ్‌కు బంజారా హీరా పురస్కారంతో సన్మానించి సత్కరించారు. వారు సాహిత్య సేవకు కృషి చేసినందుకు బంజారా హీరా పురస్కారం ఇవ్వడం జరిగిందని బంజారా రచయిత వేదిక అధ్యక్షులు డాక్టర్ ఇందల్ సింగ్ బంజారా అన్నారు. ఆదివారం లక్కీషా బంజారా నగర్, పాత ఉట్నూర్ తన నివాసంలో రాథోడ్ భీమ్‌రావు నాయక్‌ను శాలువాలతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సమాజం కోసం కృషి చేస్తున్న వారికి వేదిక సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా రచయితల వేదిక గౌరవాధ్యక్షులు కవన కోకిల బంకట్‌లాల్, ఉపాధ్యక్షులు పవార్ వినోద్ కుమార్, శ్రీ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు జాదవ్ వసంత్ రావ్ పాల్గొన్నారు.

పంట పండించి కాపుకాసిన వాడే మున్నూరుకాపు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పంటను పండించి కాపు కాసిన వాడే మున్నూరుకాపు అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం పట్టణంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. భూమిని సేద్యం చేసి పంట పండించే, ప్రతి రైతు ఓ కాపేనని, ప్రజల ఆకలిని తీర్చడంలో వారి పాత్ర వెలకట్ట లేనిదని అన్నారు. రైతు సంతోషంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. దేశం అభివృద్ధి చెందడంలో రైతు పాత్ర కీలకమని అన్నారు. సాగులో రైతుకు ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా వ్యవసాయాన్నే దైవంగా భావిస్తాడని పేర్కొన్నారు. ఖానాపూర్‌లో రైతు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ దండె విఠల్ కొనియాడారు. మున్నూరుకాపు సంఘం ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం, నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, మున్నూరుకాపు సంఘం నాయకులు బీసీ రాజన్న, నిమ్మల రమేష్, ఆకుల శ్రీనివాస్, దయానంద్, పాల్గొన్నారు.

పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సామాజిక న్యాయం కోసం, సమసమాజ నిర్మాణం కోసం, స్త్రీ విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతుల సేవల్ని గుర్తించి, కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మాలి మహా సంఘం క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిబాపూలే వర్ధంతి జయంతులను అధికారికంగా జరపడం ప్రారంభించి, నిర్వహిస్తూ వచ్చిందని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కేవలం జ్యోతిబా పూలే జయంతిని మాత్రమే అధికారికంగా నిర్వహించి, వర్ధంతిని నిర్వహించడం నిలిపివేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని, నవంబర్ 28న జరిగే పూలే వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని తీర్మాణించారు. అలాగే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3ను అధికారికంగా నిర్వహించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న 250 గ్రామాల్లో నివసిస్తున్న మాలి కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించి టికెట్లు కేటాయించి వాళ్ల గెలుపుకు కృషి చేసి మాలీలకు రాజకీయ స్థానం కల్పించాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న కులగణనలో మాలి కులస్తులు తమ కులం పేరును మాలి అని చెప్పి మాతృభాష మరాఠీ అని రాయించాలని అప్పుడే ఉమ్మడి జిల్లాలో మాలీల సంఖ్యాబలం తెలిసి రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు మాలీల సామాజిక సమస్యకు పరిష్కార మార్గాలను చూపుతాయని అన్నారు. ఈ సమావేశంలో మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునులే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురునులే, మాలి పటేళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాగి గంగారాం, జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసు షిండే, రామ్ కిషన్ షిండే, కొడు వాసాకే, దీపక్ మొహార్లే, కిషన్ పెట్కులే పాల్గొన్నారు.

ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఓటరు నమోదు, సవరణలకు ప్రత్యేకంగా ప్రచార దినాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం మండలంలోని తుంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఓటరు నమోదు కేంద్రాన్ని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం-6, అభ్యంతరాలకు ఫారం-7, సవరణలకు ఫారం-8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నూతన ఓటరు నమోదుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

సమ్మెకాలపు ఒప్పందాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ, యాజమాన్యానికి సెప్టెంబర్ 2022 సంవత్సరంలో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 సెప్టెంబర్ నెలలో యూనియన్ నాయకులకు సింగరేణి యాజమాన్యానికి ఒప్పందం జరిగిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం బెల్టు క్లీనింగ్, షెల్ పికింగ్, బ్లాస్టింగ్, వర్క్ షాప్‌లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, కన్వేయర్స్ డ్రైవర్స్‌కు, కోల్ శాంప్లింగ్, అండర్ గ్రౌండ్ వర్కర్స్‌కు స్కిల్డ్ వేతనాలు, లారీ డ్రైవర్స్‌కు, వోల్వో డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. డ్రైవర్స్‌కు అవుట్ స్టేషన్ డీఏ రూ.300 చెల్లించాలని ఒప్పందం జరిగిందని, కానీ రెండు సంవత్సరాలు అవుతున్న సింగరేణి యాజమాన్యం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. అలాగే జీఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయడం లేదన్నారు, సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

మెరుగుపడుతున్న విద్యార్థి శైలజ ఆరోగ్యం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవస్థకు గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శైలజ పరిస్థితి మెరుగుపడుతున్నట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ స్పృహలోకి వచ్చి కోలుకోగా వైద్య అందిస్తున్నట్టు తెలిపారు. అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్యోతి, మహా లక్ష్మిల పరిస్థితి మెరుగుపడగా వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్టు తెలిపారు. పూర్తిగా కోలుకున్నాకే డిశ్చార్జి చేయనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాలలో మూడు రోజులుగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇక్కడ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆర్బీఎస్కే సిబ్బంది నిరంతరం పాఠశాలలో ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షించడం జరుగుతుందని, ఎప్పటికప్పుడు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

యువకులకు వాలీబాల్ కిట్ అందజేత



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని బొంబాయి గూడా గ్రామానికి చెందిన శివాజీ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్‌ను ఎస్సై కొమురయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రమేష్ నాయక్, సంతోష్, యువకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల నిర్వహణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వట్టివేనన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో విఫలంపై ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జిల్లాలో 60 వేలకుపైగా సభ్యత్వ నమోదు కావడం సంతోషించే దగ్గ విషయమని ఇదే ఉత్సహంలో స్థానిక సంస్థల్లో రాణించాలన్నారు. అనంతరం ఎన్నికల ఇన్‌చార్జిలను నియమించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాటూరి జయరాజ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సుచిత్, జిల్లా నాయకులు ధోని శ్రీశైలం, కొలిపాక కిరణ్, కొంగ సత్యనారాయణ, కొప్పుల శంకర్, సొల్లు లక్ష్మి, భువనగిరి సతీష్ బాబు, కోవ విజయ్, అరిగెల మల్లికార్జున్, కుందారపు బాలకృష్ణ, కొట్నాక విజయ్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా కోలవార్ వార్షికోత్సవం



నవతెలంగాణ-బెజ్జూర్

కొలవార్ గిరిజన సేవా సంఘం 29 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవం, ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం స్థానికంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సంఘం కన్వీనర్ మేడి సతీష్ మాట్లాడుతూ ఏకతాటిపైన ఉన్నామని, ఇంతే తమ బలంగా ప్రతి సమస్యలపై పోరాటాలు చేస్తూ పరిష్కరించుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఆవిర్భావ దినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, సమాజంలో ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం ఉన్నతమైన గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఆత్రం బక్కయ్య, అధ్యక్షులు పెద్దల సంతోష్, ఉపాధ్యక్షులు మనెపల్లి మల్లేష్, మండల యువజన సంఘం అధ్యక్షులు మానేపల్లి వెంకటేష్, మండల మహిళ అధ్యక్షురాలు ఇట్యాల లలిత, మండల నాయకులు పెద్దల నాగేష్, బుర్రి మధు, మెట్టుపల్లి సన్యాసి, మేకల గొంతు, గొర్రెపల్లి సాంబయ్య, చింతపూడి గణపతి, మానేపల్లి సతీష్, ఎడ్ల రమేష్, కుర్మ నాగేష్, పెద్దల మల్లేష్ పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

2024-25 విద్యాసంవత్సరంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్‌వర్శిటీ డిగ్రీలో ప్రవేశానికి ఈ నెల 15లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కళాశాల కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లేదా తత్సమాన అర్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. అదేవిధంగా 2019-23లో అడ్మిషన్ తీసుకున్న ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును ఈ నెల 15లోగా చెల్లించాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు 9494314314, 7382929651 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి

- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్



పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ సూచించారు. ఆదివారం పార్టీ జిల్లా మూడో మహాసభలో ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గులాం దస్తగిరి ఆవిష్కరించారు. అనంతరం మహాసభ ప్రారంభం కాగానే జిల్లా కార్యదర్శి కూశన రాజన్న గత మూడేండ్ల పార్టీ నివేదికను చదివి వినిపించారు. దీనికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్‌తో పాటు బండారు రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సమస్యలు అనేకం ఉన్నాయని, ఈ సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ వాటి పరిష్కారానికి పాటు పడాలని అన్నారు. పార్టీ శ్రేణులు సైద్ధాంతిక అవగాహన పెంచుకోవాలని అన్నారు. విస్తృత పోరాటాల ద్వారా విజయాలు సాధించారని, ఈ పోరాటాలను మరింత పెంచాలని సూచించారు. ప్రజా సమస్యలే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కోట సతీష్‌కుమార్, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు సూర్యదేవర సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్‌కుమార్, దుర్గం అనిత, చాపెలె సాయికృష్ణ, నేర్పల్లి అశోక్, దిగడె బక్కన్న, గొడిసెల కార్తీక్, దుర్గం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. నిర్దేశించిన ఫారంలో ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి తప్పనిసరిగా సేకరించాలని, అందుబాటులో లేని వారి ఇంటికి మరొకసారి తప్పనిసరిగా వెళ్లాలన్నారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, సర్వే లక్ష్యాన్ని సాధించాల్సిన బాధ్యత ఎన్ని ఓటర్లపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

కాగజ్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కుటుంబ సమగ్ర సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు వివిధ శాఖల ఉద్యోగులకు పలువురు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు ఉద్యోగులు సమగ్ర సర్వేకు సెలవదినంలో కూడా పనిచేస్తున్నారన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చినప్పుడు ఉపాధ్యాయులు ఉద్యోగులు వివిధ వివరాలను సమగ్రంగా నమోదు చేస్తారని, ప్రతి ఒక్కరు సహకరించాలని ఉప్పుల నరసింహాచారి, ఏటుకూరి శ్రీనివాసరావు, సునర్కర్ అనిల్ కుమార్ కోరారు.

వాంకిడి : మండలంలో సెలవు రోజు కూడా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలను ఇంటింటికి తిరుగుతూ సర్వేలు నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి పోచం తెలిపారు. ప్రభుత్వమిచ్చిన ఆదేశాల మేరకు అన్ని ఇండ్లలో అన్ని వివరాలను సేకరిస్తున్నారన్నారు. సర్వేకు వచ్చిన కార్యదర్శులకు ఇంటి యజమానులు పూర్తిస్థాయిలో సహకరించి సర్వేను విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు.

కౌటాల : కులగణన కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని తహసీల్దార్ పుష్పలత అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తంపేట్ గ్రామంలో కులగణన సర్వేను తహసీల్దార్ పుష్పలత, మండల విద్యాశాఖాధికారి గావుడె హనుమంతు, డిప్యూటీ తహసీల్దార్ మస్యూర్ అలీతో కలిసి పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు.



వాంకిడి : సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు



కౌటాల : ఇంటింటి సర్వే నిర్వహిస్తున ఎన్యుమరేటర్లు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య



నవతెలంగాణ-సిర్పూర్

రైతులు తాము పండించిన పంటకు ప్రభుత్వం నిర్వహించిన గిట్టుబాటు ధర మేరకు అమ్ముకోవాలని కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శాఖ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర పరిశీలన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పత్తి పంటను అమ్ముకోవాలని, రైతులు నేరుగా సీసీఐ కేంద్రంల్లో అమ్ముకోవాలన్నారు. దళారులు నమ్మి మోసపోవద్దని కోరారు. అలాగే పత్తి కొనుగోలు చేసే ప్రతి వ్యాపారి లైసెన్స్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని మార్కెటింగ్ శాఖ విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కస్తూరి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ రామ్ నాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్స్ సమీర్, శంకర్, తిరుపతి, మండల రైతు సంఘం నాయకులు శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాగత తోరణం ప్రారంభ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని బురుగూడా గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి, శివ పార్వతి, గణపతి విగ్రహాలతో నిర్మించిన స్వాగత తోరణాన్ని వేదపండితులు సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బురుగుడా గ్రామానికి చెందిన ఎరువోతు జగ్గయ్య, కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎరువోతు మల్లయ్య, మనుమడు ఏరువోతు ప్రదీప్, కోటేష్ సొంత ఖర్చులతో నిర్మించిన స్వాగత తోరణానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. గతంలో ఉన్న ముఖద్వారం జాతీయ రహదారి వెడల్పులో భాగంగా తొలగించగా, మళ్ళీ నూతనంగా నిర్మించి తిరిగి ప్రారంభించారు. స్వాగత తోరణం ఏర్పాటు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రంగయ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాంబశివాలయంలో అన్నదానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సాంబశివాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పూజారి సుబ్బు మహేష్ ఆధ్వర్యంలో ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి దాతగా తాటిపెల్లి ప్రశాంత్ వ్యవహరించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బదిలీ హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తిని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాలువాతో సన్మానించి ఆత్మీయ వేడుకలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వాసులకు మూడేండ్ల పాటు సేవలందించి, రామగుండం కమిషనరేట్‌కు హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తికి బదిలీ కాగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, రైటర్ సారయ్య, పోలీస్ సిబ్బంది కొమురయ్య, రమేష్ పాల్గొన్నారు.



అవకాశమిస్తే సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పట్టభద్రుల ఓట్లతో గెలిచి ఇప్పటివరకు వారి సమస్యల పరిష్కారంలో ఎవరు చర్య తీసుకోలేదని తనకు ఒక అవకాశమిస్తే సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండి ప్రయత్నం చేస్తానని తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అందరూ రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన ఓటని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలపై, ప్రయివేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల, ప్రయివేట్ పాఠశాలల పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై 18 సంవత్సరాల నుండి నిరాంతరం పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీలుగా గెలిచిన ఎవరు కూడా సమస్యల పరిష్కారం కోసం కనీస చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రానున్న ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఓటర్ల నమోదు కోసం ఈనెల 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని, పట్టభద్రుల ఓటర్లు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్, లోనారే కిరణ్, మహమ్మద్ హైమద్, అబ్దుల్ ఆహాబ్ పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై ఇంకా క్లారిటీ ఇవ్వని అధికారులు

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటన జరిగి పది రోజుల పైన అవుతోంది. సంబంధిత శాఖ అధికారులు ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను నేటి వరకు వెల్లడించలేదు. మరోపక్క అవస్థకు గురైన 60 మంది విద్యార్థులలో హైదరాబాదులోని నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు మినహా కోలుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో మొత్తం 590 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం ఈ సంఘటన కారణంగా హాస్టల్లో వంద మంది విద్యార్థులు ఉంటున్నారు. ఫుడ్ పాయిజన్ భయంతో ఇప్పటికే చాలామంది ఇంటి దారి పట్టారు. దీంతో ఆశ్రమ పాఠశాల నిర్వహణ అయోమయంగా మారిందని చెప్పవచ్చు. ఇంకా ఫుడ్ పాయిజన్ రిపోర్టు గురించి శ్రీనివాస్ సంప్రదించగా రిపోర్టుల గురించి తనకు తెలియదని, పై అధికారులు, పీఓ, డీటీ డబ్ల్యూఓకు తెలిసి ఉండవచ్చని ఆయన చెప్పాడం గమనార్హం. ఇప్పటికీ పాఠశాల పరిస్థితి గోరంగా ఉంది. ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మూడు రోజులుగా జరుగుతున్న అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి ఆదిలాబాద్ బాలికల జట్టు సత్తా చాటింది. మూడు రోజుల పాటు హోరాహోరీగా సాగిన పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఔరా అనిపించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ జట్టుపై ఆదిలాబాద్ జట్టు గెలిచి టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచి క్రీడా పతకాన్ని ఎగరవేసి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి నుండే ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు ప్రత్యర్థి జట్లపై భారీ గోల్స్ తేడాతో చిత్తు చేస్తూ ఫైనల్ చేరి జయభేరి మోగించింది. జట్టుకు కోచ్లుగా వ్యవహరించిన అరవింద్, సాయి, స్ఫూర్తి, వివేక్‌తో పాటు క్రీడాకారులను ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఎస్జీఎఫ్ కార్యదర్శులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనే శ్యాంసుందర్‌రావు, కనపర్తి రమేష్, జిల్లా ఒలంపిక్ కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, గిరిజన శాఖ డీడీ రమాదేవి, గిరిజన స్పోర్ట్స్ అధికారి మీనారెడ్డి, క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు, పీడీలు అభినందించారు.

బాల్ బాడ్మింటన్‌లో మూడో స్థానం



నవతెలంగాణ-రెబ్బెన

బాల్ బాడ్మింటన్ పోటీలో ఉమ్మడి ఆదిలాబాద్ మహిళల జట్టు మూడవ స్థానం సాధించారు. ఈ నెల 08 నుండి 10 వరకు హనుమకొండ నెహ్రూ స్టేడియంలో జరిగిన బాల్ బాడ్మింటన్ క్రీడాలో సెమీ ఫైనల్ పోటీలో ఖమ్మంపై 35-33, 38-39 స్కోర్‌తో హోరాహోరీ పోరులో స్వల్ప స్కోర్‌తో ఓడి పోయింది. 3వ స్థానం గురించి జరిగిన పోటీలో నల్గొండపై 35-20, 36-22 తేడాతో విజయం సాధించిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఆర్. నారాయణ రెడ్డి తెలిపారు. గెలిచినా మహిళా జట్టుకు తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్. తిరుపతి, షార్ప్ స్టార్ బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు వి.మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారి యూ.శంకర్, పీఈటీ భాస్కర్, ఎం.చందర్, కుమ్మరి మల్లేష్, ఎ.మొగిలి, నరేష్ అభినందనలు తెలిపారు.

కవ్వాల్‌లో పర్యటించిన జీఎస్ఐ డైరెక్టర్

నవతెలంగాణ-జన్నారం



జియోజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్, వృక్ష శాస్త్రవేత్త డాక్టర్ మంజుషా మహాజన్ ఆదివారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యంలో పర్యటించారు. ఆమె స్లోవేకియాకు చెందిన విద్యార్థులతో కలిసి అభయారణ్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా అభయారణ్యంలో వన్యప్రాణులు, పశుపక్షాదుల రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి స్థానిక అటవీ అధికారులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అటవీ అధికారులు ఉన్నారు.

పేదలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే

నవతెలంగాణ-లక్షెట్టిపేట



పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తకొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఎస్ మల్లగౌడ్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ ఎల్‌ఓసీ మంజూరు కావడంతో ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుపేదలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా యువత కొరకు నూతన శిక్షణ కేంద్రం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు నూతన ఉపాధి కల్పన, శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి నూతన ఉపాధి కల్పన, శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పారిశ్రామిక రంగంలో వివిధ రకాల కోర్సులను అందించి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదింటి యువతి పెండ్లికి తాళిబొట్టు, మట్టెల అందజేత



నవతెలంగాణ-జన్నారం

మండల పరిధిలోని పొనకల్ గ్రామానికి చెందిన పేదింటి యువతికి ఆదివారం ఆ గ్రామ మీజీ సర్పంచ్ జక్కుల భూమేష్ తాళిబొట్టు, మట్టెలను అందజేశారు. మేకల రమేష్ లక్ష్మి ద్వితీయ పుత్రిక శ్రీవాణి ఈ నెం 17 వివాహం నిచ్చయమైంది. సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి అమ్మాయి పెళ్లికి దాతలు ముందుకు వచ్చి తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుమల్ల ఎల్లయ్యరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మర్రిపెల్లి అంజయ్య యువశక్తి యూత్ అధ్యక్షుడు కుదురుపాక పవన్ కళ్యాణ్, యూత్ గౌరవ అధ్యక్షడు మర్రిపెల్లి శేఖర్, గ్రామ ప్రజలు మహిళలు సభ్యులు రవి, దయాకర్, సతీష్, రాజన్న, సురేష్, ప్రణీత్, భరత్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురాం ఛలో ఢిల్లీ పోస్టర్లను విడుదల చేశారు. ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటోని ముద్రించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో జరిగే మహా ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంజీవ్, కనకరాజు, రాంబాబు, నక్క శ్రీనివాస్, అయితే పరమేష్, రమేష్, రామచందర్, సత్యం, పోచం పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ-నస్పూర్

అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వెలమరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి అఖిలాభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జాతీయ కార్యదర్శి బెతి తిరుమల రావు, జిల్లా అధ్యక్షుడు డా. చుంచు రాజ్ కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేయగా గురుస్వాములు కొండ శ్రీను, బొడ్డు లక్ష్మణ్, అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సేకరించిన రక్తాన్ని రోడ్డు ప్రమాద బాధితులు, సర్జరీ అవసరం ఉన్న మహిళల కోసం 75 యూనిట్ల రక్తాన్ని సేకరించి మంచిర్యాల వాలంటారి బ్లడ్ సెంటర్ వారికి ఇవ్వడం జరిగిందన్నారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి హరిప్రసాద్, ఏబీపీపీ రాష్ట్ర సభ్యుడు భాస్కర్ల రాజేశం, స్థానిక అయ్యప్ప స్వామి భక్తులు ఎల్బుల రవిందర్, తిరుపతి రెడ్డి, కాగితపు కుమారస్వామి, ఎలవెని రవీందర్, బామాన్లపెల్లి తిరుపతి, బల్లా దశరథం, పోతూ మల్లయ్య, బండారు రాజేశం పాల్గొన్నారు.



యాంత్రీకరణతో వడ్రంగుల బతుకు చిద్రం

- పని దొరక్క దుర్భర జీవితాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

సాంకేతీకరణ, యాంత్రీకరణ పెరుగుతున్న తరుణంలో వడ్రంగులకు పని కరువవుతోంది. దీంతో వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేసిన పనికి సరైన ఫలితం దక్కకపోవడం సమస్యగా మారుతోంది. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో దిన దిన గండంగా జీవితాలు వెళ్లదీస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో పరిస్థితులు కడు దయనీయంగా తయారయ్యాయి.



నవతెలంగాణ-జన్నారం

వడ్రంగి కులస్తులు కలపతో అపురూప కళాఖండాలు, వస్తువులు తయారు చేస్తారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి కావాల్సిన కాడి, నాగలి, ఎడ్లబండి తదితర వస్తువులు అందించి ఈ రంగానికి ఊతం ఇస్తారు. పూర్వం పెంకుటిల్లు చెక్కతో కట్టేవారు. వాటికి కావాల్సిన తలుపులు, కిటికీలు, కూర్చునే పీటలు, మంచాలు, పిల్లలు ఆడేందుకు బంగాయి మొదలు దేవుడి ఊరేగింపునకు కావాల్సిన సామగ్రి అంతా కలపతోనే తయారు చేసేవారు. కానీ ప్రస్తుతం వీటి గిరాకీ తగ్గింది. మొత్తం యాంత్రాల ద్వారానే కర్ర సామగ్రీ తయారవుతోంది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారుతోంది.

మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లో 1500 కుటుంబాలు

మంచిర్యాల, కుమురంభీం జిల్లాలో సుమారు 1500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆయా జిల్లాల్లో 16 టింబర్ డిపోలు ఉండగా అక్కడ పనిచేసే వడ్రంగి కులస్తులు రోజుకు రూ.200 నుంచి రూ.350 వరకు కూలి పొందుతున్నారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదు. గుర్తింపు కార్డులు లేవు. ప్రభుత్వం కూడా రుణ సౌకర్యం కల్పించకపోవడంతో చాలామంది వడ్రంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యతనిచ్చి తమను మాత్రం పట్టించుకోవడం లేదని కుల సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదు. వడ్రంగుల కోసం ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని వడ్రంగుల కుల సంఘాల నాయకులు కోరుతున్నారు.

వడ్రంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

కుందారపు బ్రహ్మాచారి, తిమ్మాపూర్.



కలప లేక పని తగ్గుతోంది. ఏండ్లుగా వడ్రంగి పని చేస్తున్నాను. పని చేయించుకున్నవారు వారాని ఒకసారి పైసలు ఇస్తారు. ఈ మధ్య కాంలో పనిదొరకడం లేదు. దీంతో కుటుంబ పోషణ బారమవుతోంది. ప్రభుత్వం వడ్రంగులను ఆదుకుని ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి. రుణ సదుపాయం కల్పించి ఇండ్ల స్థలాలు డబుల్‌బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలి.

సబ్సిడీ రుణాలు ఇచ్చి వడ్రంగులను ఆదుకోవాలి

రేవెల్లి తిరుపతి, కిష్టాపూర్



19 ఏండ్లుగా వడ్రంగి పని చేస్తూ అనేక ఇబ్బందుల్లో కుటుంబపోషన సాగిస్తున్నాను. రోజూ తలుపులు, గుమ్మాలు, కిటికీలు, కుర్చీలు, టేబుళ్లు, బెడ్స్ తయారు చేసి వస్తాం. కార్మిక శాఖలో కూడా మాకు గుర్తింపు లేదు. బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలి.

క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డేకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీపీ ఎగ్గడి భాస్కర్, హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టి చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ చాలా విలువైనదని దాన్ని సన్మార్గంలో నడిచే విధంగా మలుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతూనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, ఏసీపీ ఆర్ ప్రకాష్, సీఐ నరేందర్, ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.



ముగిసిన సాఫ్ట్‌బాల్ పోటీలు

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో అండర్-19 బాల, బాలికల సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీలు ఆదివారం ముగిశాయి. రెండు రోజుల పాటు హోరా హోరీగా సాగిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం పూర్వపు పది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో బాలుర విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు, బాలికల విభాగంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లు గెలుపొందాయి. ద్వితీయ స్థానంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా, తృతీయ స్థానంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లు నిలిచాయి. అదేవిధంగా బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, దేవయ్య, తాండూరు సీఐ కుమారస్వామి, మంచిర్యాల జిల్లా డీఐఈఓ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పోటీలకు అబ్జర్వర్‌గా నిజామాబాద్ జిల్లా నుండి పీడీ గంగమోహన్, కన్వీనర్‌గా ఆదిలాబాద్ జిల్లా పీడీఎస్ స్వామి వ్యవహరించారు. ఉమ్మడి జిల్లా కాలేజీ గేమ్స్ సెక్రటరీ టోర్నమెంట్ ఆర్గనైజర్ బాబురావు, కె.రామ్మోహన్ రావు, ఎండీ. యాకూబ్, బండి రవి, చాంద్ పాషా, రాజ్ మహమ్మద్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, చిన్నక్క, యాదగిరి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వే విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో అధికారులు సిబ్బంది బహుళ ప్రయోజన సర్వే విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్డీఓ హరికృష్ణ సూచించారు. ఆదివారం మమ్మద్ ఖాసిం బస్తిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు కేటాయించిన బ్లాక్‌లలో సర్వే పనులను పర్యవేక్షించాలని సూచించారు. సర్వే సిబ్బంది తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నందున ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఉదయం పూట సర్వే కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. సర్వే సిబ్బందికి అంగన్‌వాడీ, ఆశ, ఎంపీడబ్ల్యూలు సహకరించాలన్నారు. అధికారులు సర్వే పనితీరు రోజువారీగా సమీక్షించాలని సూచించారు. ఆయనతో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సర్వే సిబ్బంది టీపీసీసీ మెంబర్ నాదారి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ పిట్టల రాజేందర్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని మోదెల, ఇటిక్యాల గ్రామలలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు మాట్లాడుతూ రైతుల వరి ధాన్యం చివరి గింజ వరకు కొంటామని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తూకం చేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చాంద్, మండల అధ్యక్షుడు పింగలి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బియ్యాల తిరుపతి, బాణాల రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో విద్యార్థికి కాంస్యం



నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 8 నుండి 10 వరకు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో ఇంధన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ హర్షిత్ అండర్-17 విభాగంలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, పీడీ శివనూరి తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, గ్రమస్తులు అభినందించారు.

సర్వే పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-తాండూర్

మండలంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆదివారం ఎంపీడీఓ శ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎంపీఓ అనిల్ ఎంఈఓ మల్లేశం పర్యవేక్షించారు. కొమ్ముగూడెం, నర్సాపూర్, అన్నారం గ్రామాలలో సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాదారంలోని 131, 132, 133 పోలింగ్ స్టేషన్లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని రిశీలించారు.

పెద్దపులి సంచారంపై గ్రామస్తులకు అవగాహన



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి సెక్షన్ పరిధిలో పెద్దధర్మారం, గురువాపూర్ గ్రామాల సమీపంలో అటవీ ప్రాంతంలో పెద్దపులి తరచుగా తిరుగుతున్న సందర్భంగా గ్రామస్తులకు పెద్దపులి ఆవాసం గురించి, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అటవీ శాఖ అధికారులు అవగహన కల్పించారు. రాత్రి సమయంలో పంట చేనుకు వెళ్ళేవారు తోడుతో వెళ్ళాలని, పత్తి చేనులో పత్తి సేకరించే క్రమంలో చప్పుడు చేసుకుంటూ ఒకరికొకరు ఎదురెదురుగా ఉండేట్టు చూసుకవాలని సూచించారు. పశువులని మేపే వాళ్ళు అటవీ ప్రాంతంలో వెళ్లరాదని తెలిపారు. పులి గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకి సమాచారం అందించాలని తెలిపారు. వన్యప్రాణుల దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం చెల్లించామని, ఎలాంటి హాని పులులకు తలపెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, ఎఫ్బీఓ శ్రీధర్, వాచర్లు లక్ష్మణ్, సమ్మయ్య, పోషం పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో పంటలు ధ్వంసం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని తాటిగూడ గ్రామంలో మడావి వెంకటేష్ రైతు పొలంలో అడవి పందులు దాడి చేసి పంటను ధ్వంసం చేసాయి. పంటను తొక్కి ధ్వంసం చేయగా నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం ఇవ్వాలని బాధిత రైతు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | నవంబర్ 11, 2024 | www.navatelangana.com

సెలవు ఉన్న కొనసాగుతున్న కులగణన సమగ్ర సర్వే

నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర కులగణన సర్వేను ఎన్యూమరెటర్లు ఆదివారం సెలవు ఉన్న అధికారుల ఆదేశానుసారం సర్వే కొనసాగించారు. గడువులోగా సర్వేను పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. మండలంలోని తాడిహత్నూర్, ముక్తాపూర్‌తో పాటు ఉమ్మడి మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో ఎన్యూమరెటర్లు ఇంటింటి తిరుగుతూ కుటుంబ సర్వే నిర్వహించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు శేఖర్, యోగిరాజ్, జాదవ్ శ్రీనివాస్, పవార్ బాపురావ్, ఫీల్డ్ అసిస్టెంట్ మోతీరాం ఉన్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఈనెల 17న జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవన్‌లో నిర్వహించే ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు డి.పోశెట్టి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంగామణి, సుజాత కోరారు. ఆదివారం టీఎన్జీఓ భవనంలో జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా మహాసభలో చేసిన ఉద్యమాలు, సాధించిన హక్కులపై సమీక్షించి భవిష్యత్ ఉద్యమాలకు రూపాకల్పన చేస్తామన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం పని చేసే ఆశాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహాసభల్లో ఉద్యమ కార్యాచణను ప్రకటిస్తామన్నారు. ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు ఇంద్రమాల, సుజాత, శ్యామల, రాజమని, యమున, సుమలత, లక్ష్మి పాల్గొన్నారు.



తప్పిదాలకు తావులేకుండా సర్వే చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వెంకటాద్రిపేట్ వార్డు నెంబర్ 6లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్‌ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే గ్రామ పంచాయతీలతో పాటు నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపల్ పట్టణాలలో సజావుగా సాగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించడం జరిగిందని, ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ రత్నకళ్యాణి, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి జోనల్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-ముధోల్



తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పదవ జోనల్ స్థాయి క్రీడ పోటీలను ముధోల్‌లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టుకట జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంజన్‌లు తెలిపారు. ఆదివారం ముధోల్ రెసిడెన్షియల్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే పదో జోనల్ క్రీడల ఏర్పాట్ల గురించి నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం నుంచి 14వరకు ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో పదవ జోనల్ స్థాయి బాలుర విభాగం లో అండర్-14, 17, 19 స్థాయిల్లో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, చెస్ క్యారమ్, వాల్ బ్యాట్ మెంటల్, హ్యాండ్‌బాల్, టెన్నికైడ్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు. ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, జిల్లాల్లోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల నుంచి సుమారు పాఠశాల నుంచి 85 మంది విద్యార్థుల చొప్పున మొత్తం 1020 మంది క్రీడాకారులు, 300మంది సిబ్బంది, 05 మంది పీడీలు, 18మంది పీఈటీలు పాల్గొంటారని వారు తెలిపారు. క్రీడల నిర్వహణకు 17కమిటీలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాటు చేశామన్నారు. క్రీడల ప్రారంభోత్సవ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో పాటు, ఎమ్మెల్సీ, తదితరులు హాజరు కానున్నట్టు వారు పేర్కొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర సర్వేలో ప్రజలు అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని కోరారు. ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలెవరూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 422 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Ravikiran Simharaju & Others ....Opponents

OP.NO.2 Rathod Suresh Kumar S/o Bikku, aged 42 years, Occ: School Asst Teacher, Employee Code:1307481, Off: Govt ZPSS Echoda, Mdl: Echoda, Dist: Adilabad. R/o. H.No.2-41, Vill: Dharma Sagar, Mdl: Indravelly, Dist: Adilabad.
OP.NO.3 Rohidas Chavan S/o Savairam, aged 50 years, Occ: School Asst Teacher, Employee Code: 1345597, Off: Govt ZPSS T/M Utnoor, Mdl: Utnoor, Dist: Adilabad. R/o. H.No.1-80, Vill: Mahagaon, Mdl: Narnoor, Dist: Adilabad.
OP.NO.5 Vislawath Chandu S/o Desla Naik, aged 54 years, Occ: Jr Asst, Employee Code:1345807, Off: Asst Director of Agriculture Office Echoda, Mdl: Echoda, Dist: Adilabad. R/o. H.No.3-144, Boyawada Utnoor, Mdl: Utnoor, Dist: Adilabad.
OP.NO.6 Suresh Jadhav S/o Amru, aged 42 years, Occ: School Asst Teacher, Employee Code:1355316, Off: Govt ZPSS T/M Utnoor, Mdl: Utnoor, Dist: Adilabad. R/o. H.No.1-166, Vill: Thadihadpnur, Mdl: Narnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 421 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Arunraj Satla & Others ....Opponents

OP.NO.2 Rama Krishna Kandi S/o Narsanna, aged 44 years, Occ: SGT Teacher, Employee Code:1307895, Off: Govt MPUPS, Mamidiguda, Mdl: Jainad, Dist: Adilabad. R/o.H.No.2-9, Vill: Arli, Mdl: Talamadugu, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 628 OF 2021

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Jadhav Anitha & Others ....Opponents

OP.NO.1 Jadhav Anitha W/o. Srinivas, aged 37 years, Occ: Language Pandit Gr.II, Employee No.1350576, Off: ZPSS Yapalguda, Dist: Adilabad. R/o H.No.2-23, Post : Bhimpur, Mdl : Narnoor, Dist: Adilabad
OP.NO.2 Rathod Srinivas S/o. R. Tharachand, aged 40 years, Occ: SG Teacher, Employee No.1346461, Off: AHS, School Complex Mankapur, Mdl : Narnoor, Dist: Adilabad. R/o H.No.2-23, Post : Bhimpur, Mdl : Narnoor, Dist: Adilabad.
OP.NO.3 Pawar Bikku S/o Chandru, aged 43 years, Occ: SG Teacher, Employee No.1346446, Off: AHS, School Complex Mankapur, Mdl : Narnoor, Dist: Adilabad. R/o H.No.1-58, Post : Bhimpur, Mdl : Narnoor, Dist: Adilabad.
OP.NO.4 Rathod Babulal S/o Sakaram, aged 47 years, Occ: SG Teacher, Employee No.1346446, Off: AHS, School Complex Mankapur, Mdl : Narnoor, Dist: Adilabad. R/o H.No.1-29, Post : Bhimpur, Mdl : Narnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB NO. 629 / 2021.

M/s. Shriram chits Pvt Ltd.,
Branch : Adilabad. ..... DISPUTANT

A N D

Rajeshwar Kandre & Others .....OPPONENTS

OP.NO.1 Rajeshwar Kandre S/o Chinnaiah aged 40 years, Occ: Jr Asst Off: Telangana Tribal Welfare Residential Junior College (Boys) Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o H.No.3-172, Vill: Perkaguda Utnoor, Adilabad. Dist: Adilabad.
OP.NO.2 Nallolla Chandrakanth, S/o Mallesh aged 53 years, Occ: Record Asst Off: Telangana Tribal Welfare Residential Junior College (Boys) Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o H.No.2-24, Subhashnagar, Adilabad. Mdl & Dist: Adilabad.
OP.NO.4 Pandra Malku, S/o Jangu aged 49 years, Occ: M P W Work, Off: Telangana Tribal Welfare Residential Junior College (Boys) Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o.H.No.3-84, Takku Guda, Mdl: Utnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram chits Pvt. Ltd., Branch : Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 107 OF 2020

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Chippa Ganganna & Others ....Opponents

OP.NO.4 Nalla Ganganna S/o Bhumanna, aged 57 years, Occ: Telecom Technician, Employee No. 1616, Off: GMTD, BSNL Office Adilabad, Dist: Adilabad. R/o H.No.4-9-447/2, Riksha Colony Adilabad, Mdl & Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 418 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Bommena Laxman & Others ....Opponents

OP.NO. 1 Bommena Laxman S/o Kistanna, aged 41 years, R/o.H.No.1-6-32/1, Shanthinagar, Adilabad, Mdl & Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 519 OF 2020.

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Ahmed Chaush & Others ....Opponents

OP.NO.3 Dubaka Rajanna S/o Mallaiah, aged 52 years, Occ: Office Subordinate, (Rev. Dept.) Employee Code. 1357373, Off: Tashsildar office Talamadugu, Dist: Adilabad. R/o H.No.1-120, Santhapur, Mdl: Gudihath noor Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 518 OF 2020

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Kunche Ramesh Babu & Others ....Opponents

OP.NO.3 Lingala Rajeshwar Goud S/o Lingala Chandraiah, aged 50 years, Occ: Senior Asst, Employee Code. 1347540, Off: Mandal Parishad Development Offcer, Mandal Praja Parishad. (M.P.P. Adilabad) Dist: Adilabad R/o H.No.4-9-663/B Mandal Praja Parishad Quars Collector Chowk Adilabad Dist: Adilabad

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 522 OF 2020

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Rajinish Ganta & Others ....Opponents

OP.NO.1 Ganta Rajinish S/o Sudhakar aged 35 years, Occ: Business, R/o H.No.9-182, Teacher's colony, Adilabad, Dist: Adilabad.
OP.NO.4 Ganta Gopi Krishna S/o Sudhakar Rao, aged: 38 years, Occ: Police constable, PC. No. 3055 Employee Code.1350453, Off: Inspector of police Special intelligence Branch Adilabad R/o H.No. 9-46, Teacher's Colony, Adilabad Dist: Adilabad.
OP.NO.6 Sagar Naresh Madeshwar S/o Naresh Madeshwar, aged: 27 years, Occ: Business, R/o H.No. 8-92, Ramnagar, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB NO. 623 / 2021.

Between:-
M/s. Shriram chits Pvt Ltd.,
Branch : Adilabad. ..... DISPUTANT

VERSUS

Rajeshwar Kandre & Others .....OPPONENTS

OP.NO.1 Rajeshwar Kandre S/o Chinnaiah aged 40 years, Occ: Jr Asst Off: Telangana Tribal Welfare Residential Junior College (Boys) Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o H.No.3-172, Vill: Perkaguda Utnoor, Adilabad. Dist: Adilabad.
OP.NO.2 Rajkumar Rathod, S/o Bhagwandas aged 40 years, Occ: SGT Teacher Employee Code.1346208, Off: M P P S Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o H.No.1-14, Vill: Mahagan Mdl: Narnoor, Dist: Adilabad.
OP.NO.4 Pandra Malku, S/o Jangu aged 49 years, Occ: M P W Work, Off: Telangana Tribal Welfare Residential Junior College (Boys) Narnoor, Mdl: Narnoor, Dist: Adilabad, R/o.H.No.3-84, Takku Guda, Mdl: Utnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram chits Pvt. Ltd., Branch : Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 420 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Govind Kendre & Others ....Opponents

OP.NO.2 Madavi Mothiram S/o Kaniram, aged 44 years, Occ: SGT Teacher, Employee Code:1346979, Off: Govt AHS-G, Narsapur-B, Mdl: Utnoor, Dist: Adilabad. R/o.H.No.4-6/4, Near Forest Office Indravelli, Dist: Adilabad.
OP.NO.4 Athram Shashikala D/o Bhujangrao, aged 44 years, Occ: SGT Teacher, Employee Code:1346360, Off: Govt AHS-G, Narsapur-B, Mdl: Utnoor, Dist: Adilabad. R/o.H.No.4-6/3, Near Forest Office Indravelli, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 416 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Renuka Ravula & Others ....Opponents

OP.NO.1 Renuka Ravula W/o Laxma Reddy Ravula aged 45 years, R/o H.No.4-7-109, Vidyanagar, Dist: Adilabad.
OP.NO.3. Pavan Chennamaneni S/o Laxman Rao, aged 48 years, Occ: School Asst Teacher, Employee Code: 1307324 Off: ZPSS Tamsi Mdl: Tamsi, Dist: Adilabad, R/o. H.No.3-222/ 21, Tailors Colony, Adilabad, Dist: Adilabad.
OP.NO.4 Ramesh Salve S/o Saive Manik, aged 59 years, Occ: Language Pandit GR-II, Employee Code: 1319733, Off: ZPSS Bazarhanthoor, Mdl: Bazarhanthoor Dist: Adilabad, R/o H No. 1-17/1, Talamadugu, Mdl: Talamadugu, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 239 OF 2019

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Konda Krishna Prasad & Others ....Opponents

OP.NO. 2 Katkam Chandrakath Babu S/o Babanna, aged 45 years, Occ: SGT Teacher, Off: MPPS Kolhari, Mdl: Bazarathnoor, Dist: Adilabad. R/o H.No.5-73/3, Vill: Sonala, Mdl Boath, Dist: Adilabad.
OP.NO. 5 Kiran Kumar Konda S/o Gangadhar, aged 29 years, Occ: Branch Post Master, Off: Boath Sub Post office Sonala, Mdl Boath, Dist: Adilabad. R/o H.No.2-116, Vill: Pochera, Mdl Boath, Dist: Adi.labad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 414 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Uttam Rathod & Others ....Opponents

OP.NO.1 Rathod Uttam S/o Hammu, aged 51 years, Occ: Asst, Project Manager, Off: DRDA office, Mdl: Chinthalamanepally Dist: K B Asifabad. R/o.H.No.8-49, Vill: Gangapur, Mdl: Narnoor, Dist: Adilabad.
OP.NO.2 Satyapal Jadhav, S/o Uttam, aged 41 years, Occ: SGT Teacher, Employee Code:1347020, Off: Govt MPPS Salewada, Utnoor, Mdl & Dist: Adilabad. R/o.H.No.1-11, Vill: Mallangi, Mdl: Narnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 417 OF 2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Ravinder Jadhav & Others ....Opponents

OP.NO.1 Ravinder Jadhav S/o Vagu aged 38 years, Occ: SGT Teacher, Employee Code:1346528, Off: Govt TWPS, Bethalguda, Mdl: Narnoor, Dist: Adilabad. R/o.H.No.2-11, Nagalkonda, Mdl: Narnoor, Dist: Adilabad.3. Suresh
OP.NO.3 Suresh Jadhav, S/o Tanaji, aged 44 years, Occ: SGT Teacher, Employee Code:1346183, Off: Govt MPPS, Ramjiguda, Mdl: Utnoor, Dist: Adilabad. R/o.H.No.2-56 Vill: Nagalikonda, Mdl: Narnoor, Dist: Adilabad.
OP.NO.4 Prakash Ade, S/o Ramchander, aged 36 years, Occ: School Asst Teacher, Employee Code:1346238, Off: Govt AHS (Girls) Mankapur, Mdl: Narnoor, Dist: Adilabad. R/o.H.No.13-5/1, Phulaji Baba Nagar Old Utnoor, Mdl: Utnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits (India) Private Limited., Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, ADILABAD
A.R.B. NO. 517 Of 2020

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch,
Rep by its: Foreman A. Dattu S/o. Anandrao, R/o. Adilabad. ...Disputant

A N D

Kavitha Rathod & Others ....Opponents

OP.NO.2 Rathod Srinivas S/o Rathod Tharachand aged 40 years, Occ: Govt. Teacher, SGT Employee Code: 1346461, Off: S/C AHS, Mankapur, Mdl: Narnoor, Dist: Adilabad. R/o H.No.2-23, Bimpur, Mdl: Narnoor, Dist: Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 26/11/2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, ADILABAD //

Place: Adilabad.
Date: 22/10/2024

M/s. Shriram Chits Private Limited., Adilabad Branch.